TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 155 మంగళవారం 28-01-2025 పేజీలు :06 వేల : 05/-

## ప్రజా ప్రభుత్వం రికార్డు......

# ఒకే రోజున నాలుగు పథకాలు

- మొత్తం 6,87,677 మంది లబ్ధిదారులు
- 4.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా
- రైతులతో పాటు కూలీలు, గూడు లేని పేదలకు లబ్ధి
- రైతులు, కూలీల ఖాతాలకు రూ.579 కోట్లు విడుదల
- పదేండ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులకు మోక్షం
- పథకం.. లబ్ధిదారులు
- రైతు భరోసా: 4,41,911
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: 18,180
- రేషన్ కార్డులు: 51,912 (పాత కార్డుల్లో
- సభ్యుల నమోదు 1,03,674)
- ఇందిరమ్మ ఇండ్లు: 72,000



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 27 :**ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

## భద్రత అవార్డులను ప్రధానం చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 27 :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో డిసెంబర్ 2024 నెలకు 09 మంది ఉద్యోగులకు "ఎంప్లాయీ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో చురుకుదనం మరియు అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను ఎంప్లాయీ ఆఫ్ ది మంత్ అవార్డులు ఇవ్వబడతాయి. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్ గారితోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు మరియు ఆరు డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారుశ్రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 09 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు మరియు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకు: సికింద్రాబాద్ డివిజన్ 01, విజయవాడ డివిజన్-02, గుంతకల్లు డివిజన్- 03 మరియు హైదరాబాద్ డివిజన్-03 "ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ట్రాక్ మెయింటెయినర్లు, టెక్నీషియన్లు, డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ మరియు పాయింట్స్ మాన్ వంటి వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు మరియు వారి విధులను అత్యంత



అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారుఈ సమావేశంలో, శ్రీ అరుణ్ కుమార్ జైన్ 'దక్షిణ మధ్య రైల్వే అనిమిషా' విజిలెన్స్ యాప్‌ను ప్రారంభించారు. ఈ యాప్ రైల్వే బోర్డు విజిలెన్స్ సర్క్యులర్లు, విజిలెన్స్ మాన్యువల్ మరియు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మాన్యువల్, పని విధానంలో నూతన వరవడుల అవలంభన(సిస్టమ్ ఇంపరోవేమెంట్) రైల్వే

2లో

## కేటీఆర్ కు ఆవేశమెక్కువ..ఆలోచన తక్కువ

- ఒక్క గ్రామానికే కొత్త పథకాలను పరిమితం చేసినట్లుగా భ్రమ పడుతున్నారు
- చింతమడక సీఎంలం కాదు....ఇది ప్రజా ప్రభుత్వం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తాం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 27 :**పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కేటీఆర్ ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. కొత్త పథకాలను కేవలం ఒక్క గ్రామానికే పరిమితం చేసినట్లుగా కేటీఆర్ భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి....ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఏలా అని ప్రశ్నించారు. అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్షమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడి గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికి అందడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఆవేశమెక్కువ..ఆలోచన తక్కువ అని ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ది కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజన కుటుంబాలకు ముడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు, మైనారిటీలకుమైనారిటి బంధు హామీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సీఎం కేవలం చింతమడకకే సీఎం అయినట్లు వ్యవహరించి..ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. గత పదేండ్లలో పేదల గృహనిర్మాణాన్ని విస్మరించి, కొత్త రేషన్ కార్డులను ఇవ్వని మీరు ఇప్పుడు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు.

## మహారాష్ట్రలో కొత్త సింద్రోమ్‌తో ఒకరి మృతి



**ముంబయి జనవరి 27 :** మహారాష్ట్రలో గిలియన్ బారె సింద్రోమ్ (జిబిఎస్) బాధితుడు ఒకరు చనిపోయారు. మృతికి కారణంపై ఇంకా స్పష్టత రానప్పటికీ వైద్యులు మాత్రం జిబిఎస్ వల్లే మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. రాష్ట్రంలో జిబిఎస్ బాధితుల సంఖ్య 101కి చేరింది. వారిలో 16 మందికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఆ జిబిఎస్‌కు సంబంధించి వైద్యులు పలు కీలక విషయాలు వెల్లడించారు. సాధారణంగా శరీరంలోకి ప్రవేశించిన ఇన్ఫెక్షన్ కారక క్రిములకు బదులు నరాలపై దాడి చేస్తుందని,ఇది చాలా అరుదుగా జరుగుదుందని వారు తెలిపారు. జిబిఎస్ బారిన పడినవారిలో తిమ్మిర్లు, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వారు తెలియజేశారు.కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్ల డయేరియా వస్తుందనేది విదితమే. దీనికి కారణం కలుషిత ఆహారం ద్వారా శరీరంలోకి చేరే కాంపిలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా అని నిపుణులు చెబుతున్నారు. తాజా జిబిఎస్ కేసులకు కూడా ఇదే బ్యాక్టీరియా కారణమని వైద్య నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్ విషయంలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చేసే పొరపాటే జిబిఎస్‌కు దారి తీస్తుందని, ప్రతి వెయ్యి మందిలో కేవలం ఒకరికి ఈ పరిస్థితి ఎదురవుతుందని వారు తెలిపారు. ఈ సింద్రోమ్ బాధితుల్లో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు మొదలైన లక్షణాలు కనిపిస్తాయని వారు చెప్పారు.అంటువ్యాధి కాదుజిబిఎస్ అంటువ్యాధి కాదని, ఒకరి నుంచి మరొకరికి సోకదని వైద్యులు స్పష్టం చేశారు.జిబిఎస్ బాధితులకె సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని వారు ధైర్యం చెప్పారు. సుమారు 80 శాతం మంది బాధితులు చికిత్స అనంతరం ఆరు మాసాల్లో కోలుకుంటారని వారు తెలిపారు. కొందరిలో మాత్రంఏడాది వరకు ప్రభావం కనిపిస్తుందని వారు చెప్పారు. అయితే, చికిత్స చాలా ఖరీదైందని అధికారులు తెలిపారు. చికిత్సలో భాగంగా రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందని వారు సూచించారు. ఈ నేపథ్యంలో జిబిఎస్ బాధితులకు ఉచిత వైద్యం అందిస్తామని మహారాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

## ఎన్‌డిఎ సవరణలకు పార్లమెంట్

## వక్ఫ్ కమిటీ ఆమోదముద్ర



**న్యూఢిల్లీ జనవరి 27 :** వక్ఫ్ (సవరణ) బిల్లు పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ సభ్యులు ప్రతిపాదించిన అన్ని సవరణలను సోమవారం ఆమోదించింది. ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సవరణను కమిటీ తిరస్కరించింది. క్లాజుల వారీగా వోటింగ్ జరిగింది. సమావేశం అనంతరం కమిటీ చైర్మన్ జగదంబికా పాల్ విలేకరులతో మాట్లాడుతూ, కమిటీ ఆమోదించిన సవరణలు చట్టాన్ని మరింత మెరుగుపరుస్తుందని, మరింత సమర్థమైనదిగా చేస్తుందని చెప్పారు. అయితే, ప్రతిపక్ష ఎంపిలు సమావేశం సాగిన తీరును ఆక్షేపించారు. జగదంబికా పాల్ ప్రజాస్వామిక ప్రక్రియను 'వక్రీకరించారు' అని వారు ఆరోపించారు.'ఇది ప్రహసనప్రాయం. మా అభిప్రాయాలు వినలేదు. పాల్ నియంతలా వ్యవహరించారు' అని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కల్యాణ్ బెనర్జీ విలేకరులతో చెప్పారు. అయితే, ఆ ఆరోపణను పాల్ తిరస్కరించారు. మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యబద్ధంగా సాగింది. మెజారిటీ అభిప్రాయాలు నెగ్గాయి' అని పాల్ తెలిపారు. కమిటీ ప్రతిపాదించిన అత్యంత గణనీయమైన

2లో

మన వెలుగు
TEL:T/TG/2024/0814
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## భద్రత అవార్డులను ప్రధానం చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

క్రమశిక్షణ, అప్పీల్ మరియు ప్రవర్తన నియమాలు మరియు అవినీతి నిరోధక చట్టం మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని కలిగి ఉన్న ఒక నాలెడ్జ్ పోర్టల్. ఈ యాప్ దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగానికి సంబంధించి ఖాళీగా ఉన్న పోస్టులకు సంబందించిన ప్రకటనలు, విజిలెన్స్ బులెటిన్, సాధించిన విజయాలు మొదలైన వాటిపై తాజా సమాచారాన్ని తెలియజేస్తుంది. తరువాత జనరల్ మేనేజర్ జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. జనరల్ మేనేజర్ అన్ని భద్రతా విధానాలను అనుసరించడం మరియు సరుకును సరైన లోడింగ్ మరియు అన్‌లోడ్ చేయడం గురించి పునరుద్ఘాటించారు. సిబ్బంది పని వేళలపై కూడా ఆయన చర్చించారు మరియు సిబ్బందికి సరైన విశ్రాంతి ఇవ్వడానికి ఖచ్చితంగా ప్రణాళికలు వేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు. జోన్‌లో భద్రతా పరికరాల నిల్వల స్థితి గతులపై డివిజన్ వారీగా వివరాలను ఆయన సమీక్షించారు మరియు అవసరమైన చోట తగినంత నిల్వలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఎన్‌డిఎ సవరణలకు పార్లమెంట్ వక్ఫ్ కమిటీ ఆమోదముద్ర

సవరణల్లో ఒకటి ఏమిటంటే%డ% ప్రస్తుత వక్ఫ్ ఆస్తులను 'వినియోగదారు ద్వారా వక్ఫ్' కారణాలపై ప్రశ్నించజాలరు. అది ప్రస్తుత చట్టంలో ఉన్నది. ఆ ఆస్తులను మతపరమైన అవసరాలకు వినియోగిస్తున్న పక్షంలో దానిని కొత్త వెర్షన్‌లో తొలగిస్తారు. కొన్ని సవరణలు కొన్ని పాత్రల కోసం జిల్లా మేజిస్ట్రేట్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను నియమించడాన్ని, వక్ఫ్ ట్రైబ్యునళ్ల సభ్యులనుఇద్దరి నుంచి ముగ్గురికి పెంచడాన్ని అనుమతిస్తాయి.బిల్లులోని 14 క్లాజుల్లో ఎన్‌డిఎ సభ్యులు ప్రవేశపెట్టిన సవరణలను ఆమోదించినట్లు కమిటీ చైర్మన్ తెలియజేశారు. ప్రతిపక్ష సభ్యులు 44 క్లాజుల్లో వందలాది సవరణలు ప్రవేశపెట్టినట్లు, వాటిని కమిటీ తిరస్కరించినట్లు జగదంబికా పాల్ చెప్పారు. ముసాయిదా నివేదికను మంగళవారం (28) కల్లా పంపిణీ చేయనున్నట్లు, బుధవారం దానిని లాంఛనంగా ఆమోదించనున్నట్లు జెపిసి ప్రకటించింది. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నిరుడు ఆగస్టు 8న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. శీతాకాల సెషన్‌లోనే బిల్లును ప్రవేశపెడతారని భావించారు. కానీ విస్తృత పరిశీలన కోసం జెపిసికి నివేదించారు.

## భారతీయులను కాపాడిన పాక్ అధికారికి అత్యున్నత పురస్కారం



మానవతా వైఖరితో అందరి మనసులను గెల్చుకున్నారు. పాకిస్తానీయుడే అయినప్పటికీ, భారతీయుల మన్ననలు కూడా ఆయనకు దక్కాయి. గతేడాది సౌదీ అరేబియాలోని మక్కాలో మండుటెండల నడుమ హజ్ యాత్ర జరుగుతున్న వేళ ఎంతోమంది ప్రాణాలను ఆసిఫ్ బషీర్ రక్షించారు. మక్కా పరిధిలో వేర్వేరుచోట్ల, వేర్వేరు దినాల్లో ఎండదెబ్బకు 26 మంది సొమ్మసిల్లి పడిపోయారు. వారందరినీ భుజాలపై ఎత్తుకొని మరీ హుటాహుటిన ఆస్పత్రులకు తరలించడంలో ఆసిఫ్ బషీర్ సహా పలువురితో కూడిన సహాయక టీమ్ కీలక పాత్ర పోషించింది. ఆ 26 మంది బాధితుల్లో 17 మంది భారత హజ్ యాత్రికులే ఉన్నారు. ఆసిఫ్ బషీర్ మక్కా పరిధిలోని మీనా ప్రాంతంలో హజ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి ప్రజల ప్రాణాలను నిలిపినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ఆసిఫ్ బషీర్‌కు దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'సితారే- ఇంతియాజ్'తో సత్కరించింది. ఈ పురస్కారాన్ని ఆసిఫ్ బషీర్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ బహూకరించారు. గతేడాది జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా దాదాపు 1300 మంది హజ్ యాత్రికులు చనిపోయారు. వీరిలో దాదాపు 120 మందికిపైగా భారతీయులు ఉన్నారు. వివిధ దేశాల నుంచి కొందరు అక్రమ మార్గాల్లో సౌదీ అరేబియాకు చేరుకున్నారు. తక్కువ ఖర్చులో మక్కా నగరానికి చేరుకునే ప్రయత్నంలో.. కాలినడకన ఎడారుల్లో కిలోమీటర్ల కొద్దీ నడిచారు. ఆ సమయంలో టెంపరేచర్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. అప్పట్లో 54 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు సౌదీ ఎడారులో నమోదయ్యాయి. ఈ ఎండల ధాటికి ఆ హజ్ యాత్రికులు డీహైడ్రేషన్‌కు గురయ్యారు. మక్కాకు వెళ్లే మార్గం మధ్యలోనే చాలామంది సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వారిని వెంటనే ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించారు. అయినా వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం పవిత్ర హజ్ యాత్ర వేళ విషాదాన్ని మిగిల్చింది.

## బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారు




ఆర్జీ కర్ ఆసుపత్రి బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారని, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని అపఖ్యాతిపాలు చేయడానికి కుట్రలు చేస్తున్నారు' అని పశ్చిమ బెంగాల్ మంత్రి ఫిర్హాద్ హకీం ఆదివారం ఆరోపించారు. దీనికి ఒక రోజు ముందు కాంగ్రెస్ నాయకుడు కునాల్ ఘోష్ సైతం 'మమతా బెనర్జీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా కొన్ని కుట్రలు పన్నుతున్నాయని, మమతా బెనర్జీని అపఖ్యాతి పాలు చేయాలనుకుంటున్నాయి' అని ఆరోపించారు. హకీం కూడా లేటెస్టుగా ఖండనకు దిగారు. 'ప్రజా తీర్పుతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికయ్యారు. ఇతరుల మాదిరి బాధాతప్తులైన ఆర్జీ కర్ హాస్పిటల్ బాధితురాలి తల్లిదండ్రులను పావులుగా ఉపయోగించుకుని కాదు'అన్నారు. కోల్‌కతా పోలీసుల నుంచి కేసును తమ చేతిలోకి తీసుకున్న సిబిఐ కేసును విచారించిందన్నారు. హకీం కోల్‌కతా మేయర్ కూడా. కొందరి స్వార్థపర శక్తుల చేతిలో పావులుగా మారిన ఆర్జీ కర్ హాస్పిటల్ బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితురాలి తల్లి శుక్రవారం బెంగాలీ టివి ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'కోల్‌కతా పోలీసులు, హాస్పిటల్ పాలకవర్గం, టిఎంసికి చెందిన ప్రజాప్రతినిధులు%ౌ%ప్రతి ఒక్కరూ ఘోర ఘటనను నొక్కివేసేందుకు, నిజం వెలుగు చూడకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అన్నారు. 2024 ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని సెమినార్ హాల్‌లో 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికో అర్ధ నగ్నంగా విగతజీవి అయి లభించింది. కాగా విచారణ కోర్టు జనవరి 20న ఏకైక దోషి సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది.

## ఆ రోజున మహా కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు



పవిత్ర మౌని అమావాస్య జనవరి 29న రానున్నది. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. వారంతా త్రివేణి సంగంలో పుణ్య స్నానం చేయడానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని అధికారులు తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, హైవేలు భక్త జనకోటితో కిటకిటలాడుతున్నాయి. శుక్ర, శనివారాల్లో 1.25 కోట్లకు పైగా భక్తులు సంగంలో పుణ్యస్నానం చేశారు. మౌని అమావాస్యనాడు త్రివేణి సంగంలో పుణ్యస్నానానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున ఆ సంఖ్య 10 కోట్లకు పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు. భక్తుల కోసం అధికారులు, పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మొత్తం కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికిల్ జోన్'గా ప్రకటించారు. భక్తులు సులభంగా రాకపోకలు సాగించేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అన్ని సెక్టార్లలో, జోన్లలో భక్తుల రాకపోకలు సులభతరం అయ్యేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 'అమృత్ స్నాన్' సందర్భంగా ప్రజల సౌకర్యార్థం 'నో స్పెషల్ ప్రొటోకాల్ ' అమలుచేయనున్నారు. పోటెత్తుతున్న జనసంద్రాన్ని నియంత్రించేందుకు 'ది ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్'(ఐసిసిసి)ని యాక్టివేట్ చేశారు. సంగం నోస్ వద్ద అత్యధిక జన కూటమి పోగవ్వకుండా జనాన్ని నియంత్రిస్తున్నారు. అత్యవసరపరిస్థితిని నియంత్రించేందుకు 'క్విక్ రెస్పాన్స్ టీమ్స్'ను మోహరించారు. అ నుమాన వ్యక్తులను ట్రాక్ చేయడానికి నిఘా కూడా పెట్టారు. కుంభమేళా ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించిన దుకాణాలకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ కూడా చేపట్టారు. వాహనాలను పార్కింగ్ జోన్ల వద్దకు పంపుతున్నారు. భక్తులకు మార్గనిర్దేశన చేయడానికి 2000కు పైగా 'సైనేజెస్' ఏర్పాటుచేశారు.కుంభమేళా అధికారిక చాట్‌బాట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా భక్తులను ప్రోత్సహిస్తున్నారు. సరైన రూట్ తెలుసుకునేందుకు చాట్‌బాట్‌కు అదనంగా గూగుల్ నేవిగేషన్, పోలీసుల సాయం కూడా భక్తులకు అందిస్తున్నారు.

## బిజెపి నేతలు 'నరకం వాసులు'

### - కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**బెంగళూరు :** దేశ స్వాతంత్ర్యం కోసం గాని, ఆర్థిక వ్యవస్థ, సమాజం అభ్యున్నతి కోసం గాని ఏమీ చేయని బిజెపి నాయకులు 'నరకం వాసులు' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం అభివర్ణించారు. కేంద్రాన్ని, ముఖ్యంగా భారత రాజ్యాంగ రూపశిల్పి బిఆర్ అంబేద్కర్‌పై ఇటీవల రాజ్యసభలో అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షాను తీవ్ర స్థాయిలో ఖర్గే తూర్పారపడుతూ, బిజెపి ప్రభుత్వం అన్ని రాజ్యాంగ విలువలను మంటగలుపుతోందని ఆరోపించారు. బెంగళూరులోని కర్నాటక పిసిసి కార్యాలయంలో భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే ప్రసంగిస్తూ, కాంగ్రెస్ భారత్‌ను స్వతంత్ర దేశంగా చేసిందని, దేశ సమైక్యత కోసం పాటుపడుతోందని చెప్పారు.'అయితే, బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటీవల మన ముఖ్య నేతలు, ముఖ్యంగా కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని అవమానించడం. భారత రాజ్యాంగ రూపశిల్పిపై అమిత్ షా హీనమైన వ్యాఖ్యలు చేశారు' అని ఖర్గే తెలిపారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖర్గే గుర్తు చేస్తూ, 'నేను పార్లమెంట్‌లో ఉన్నాను. 'మీరు అంబేద్కర్ పేరు పఠిస్తూనే ఉంటారు. మీరు భగవంతుని పేరు ఉచ్చరించినట్లయితే మీరు స్వర్గంలో చోటు దక్కించుకుని ఉండేవారు' అని రాజ్యసభలో ఆయన (అమిత్ షా) అన్నారు' అని తెలియజేశారు. 'ఆ నరకం వాసులు మనకు స్వాతంత్ర్యం తీసుకురాలేకపోయారు, ఆర్థిక, సామాజిక పరంగా దేశం కోసం ఏ మంచి పనినీ చేయలేదు' అని ఖర్గే ఆరోపించారు. 75వ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యాన్ని ఖర్గే నొక్కిచెబుతూ, రాజ్యాంగం ప్రకారం వ్యవహరించడం భారతీయులకు ప్రధానం అని, కానీ కొన్ని కారణాలుగా బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నదని అన్నారు. 'పౌరులకు, ముఖ్యంగా మహిళలకు స్వాతంత్ర్యం ఇచ్చిన హక్కులను కించపరుస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. భారత్‌ను ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసేందుకు తాను కృషి చేస్తునానన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కూడా ఖర్గే ఎద్దేవా చేశారు. 'మోడీ ఉపన్యాసాన్ని వింటున్నాను. ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసేందుకు తాను పాటుపడుతున్నట్లు ఆయన చెప్పారు. కానీ అది ఐదవ స్థానం నుంచి కదలలేదు' అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ దేశాన్ని నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ చేసిందని, కానీ బిజెపి దాని ఐదవ స్థానానికి దిగజార్చిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

## పెళ్లికి తిరస్కరణ ఆత్మహత్యకు ప్రేరేపణ కిందకు రాదు



**న్యూఢిల్లీ :** వివాహానికి అంగీకరించకపోవడం ఐపిసి 306 కింద ఆత్మహత్యకు పురికొల్పడం కిందకు రాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తులు బివి నాగరత్న, సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఒక మహిళపై చార్జిషీట్‌ను కొట్టివేస్తూ ఈ అభిప్రాయం వ్యక్తం చేసింది. తన కుమారునితో ప్రేమలో ఉన్నట్లుగా పేర్కొంటున్న మరొక మహిళ ఆత్మహత్యకు ఫిర్యాదీ ప్రేరేపించిందని ఆరోపించడమైంది. హతురాలిని వివాహం ఆడేందుకు నిరాకరించిన ఫిర్యాదీ కుమారునికి, ఆమెకు మధ్య వివాదాలు ప్రాతిపదికగా ఆరోపణలు వచ్చాయి. వివాహాన్ని ఫిర్యాదీ వ్యతిరేకించిందని, హతురాలిపై నిందాత్మక వ్యాఖ్యలు చేసిందని ఆరోపించారు. చార్జిషీట్, సాక్షుల వ్మాలాలు సహా అందుబాటులో ఉన్న దాఖలాలు అన్నీ సరైనవిగా భావించినా, ఫిర్యాదీపై ఇసుమంతైనా సాక్షాధారం లేదని కోర్టు పేర్కొన్నది. 'ఐపిసి 306 సెక్షన్ కింద నేరం అవుతుందనేందుకు ఫిర్యాదీ చర్యలు యాదాలాపమైనవిగా, పరోక్షమైనవిగా మేము భావించాం. దురదృష్టవశాత్తు ఆత్మహత్యకు పాల్పడడం మినహా హతురాలికి ప్రత్యామ్నాయం లేదనేలా ఫిర్యాదీపై ఆరోపణ ఏదీ లేదు' అని బెంచ్ పేర్కొన్నది.

## స్వాతంత్ర్య సమరయోధుల దార్శనికతను సాకారం చేశాం



**న్యూఢిల్లీ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి పౌరులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను, దేశం పట్ల వారి దార్శనికతను సాకారం చేసుకోవడానికి తమ ప్రభుత్వం చూపిన అంకితభావాన్ని గుర్తు చేసుకున్నారు. న్యూఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సీఎం అతిషి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. "భగత్ సింగ్, మహాత్మా గాంధీ, లాలా లజపతి రాయ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ గురించి కాదు, దేశం గురించి ఆలోచించారు. వారి త్యాగాలు నాకు గగుర్పాటు కలిగిస్తున్నాయి" అని ఆమె అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు భారతదేశ పరివర్తన ప్రయాణాన్ని, పౌరులందరికీ సమాన హక్కులను నిర్ధారించడంలో బిఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగ పాత్రను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు, బాబా సాహెబ్ కలలను నెరవేర్చడం తమ బాధ్యత అని, రాజ్యాంగం సమాన అవకాశాలను అందిస్తుందన్నారు. దీనిని నిజం చేయడానికి ఢిల్లీ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆమె అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ రంగాలలో ఢిల్లీ ప్రభుత్వం సాధించిన పురోగతిని ముఖ్యమంత్రి అతిషి వివరించారు. ఒకప్పుడు ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉండేవని, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వల్ల పేదరికం పెరిగిందన్నారు. నేడు ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ కుటుంబాల జీవితాలను మార్చాయని తాము గర్వంగా చెప్పుకుంటున్నామని ఆమె అన్నారు. మొహల్లా క్లినిక్‌లు సహా నగరం చేపట్టిన ఉచిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. నివాసితులకు 24 గంటలూ విద్యుత్తు వంటి విజయాలను తెలిపారు. ఉచిత ఆరోగ్య సంరక్షణ, 24/7 విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఢిల్లీ అని తెలిపారు. మన స్వేచ్ఛ కోసం పోరాడిన వారి కలలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.

## ఆ పులిని చంపేయండి.. సర్కార్ ఆదేశాలు

**కేరళ :** ఇటీవల జరిగిన పులి దాడి ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. వయనాడ్ జిల్లాలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న ఈ దారుణ సంఘటనలో ప్రియదర్శిని కాఫీ ఎస్టేట్‌లో పనిచేస్తున్న రాధ (47) అనే మహిళపై పెద్దపులి దాడి చేసింది. దాడితో ఆమె అక్కడికక్కడే మరణించగా, ఆ పులి ఆమె మృతదేహంలో కొంత భాగాన్ని తిని, తన వైపు వరుస దాడులకు పాల్పడుతోంది.ఆదివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యుడైన అటవీశాఖ అధికారి జయసూర్యపై కూడా పులి దాడి చేయడంతో పరిస్థితి మరింత దిగజారింది. వరుస ఘటనలతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి దాడుల వల్ల ప్రాణ నష్టం కలుగుతుందని భయపడి ప్రజలు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అత్యవసర సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సూచనల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి జరిగిన చర్చల తర్వాత రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఏకే శశీంద్రన్ కీలక ప్రకటన చేశారు. పులిని మ్యాన్‌ఈటర్‌గా (%మీుఅ జుఖ్‌వతీ%) ప్రకటించిన ప్రభుత్వం, దాన్ని కనిపించిన వెంటనే కాల్చిపారేయాలని ఆదేశాలు జారీచేసింది. ఈ సంఘటన నేపథ్యంలో అటవీశాఖ కొందరు న్యాయ నిపుణుల సలహాలను తీసుకుని పులిని చంపే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శశీంద్రన్ తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రజల భద్రతకే ప్రభుత్వానికి ప్రాధాన్యత ఉందని స్పష్టం చేశారు. పులి భయాన్ని తగ్గించడానికి వన్యప్రాంతంలోని చెట్లను తొలగించే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. పులిని గుర్తించేందుకు సమీప ప్రాంతాల్లో కొత్త కెమెరాలను ఏర్పాటు చేయడం, నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరుగుతోంది.

## మహాకుంభ మేళాలో స్వచ్ఛమైన గాలికోసం జపనీస్ పద్ధతి..



ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో జరుగుతున్న మహాకుంభమేళా విశేష భక్తజన సందోహాన్ని ఆకర్షిస్తోంది. ప్రతి రోజు మిలియన్ల సంఖ్యలో భక్తులు ఈ పవిత్ర జలాల్లో స్నానం చేయడానికి చేరుకుంటున్నారు. ఈ విశాల జనసందోహం ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలోని గాలి నాణ్యత ఆశ్చర్యకరంగా శుద్ధంగా ఉండడం విశేషం. దీనికి కారణం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ గత రెండు సంవత్సరాల క్రితం నుంచే చేసిన సుక్ష్మమైన ప్రణాళిక. మహాకుంభమేళాకు ముందుగానే ఏర్పాట్లు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ మహోత్సవం కోసం ప్రణాళికను రూపకల్పన చేయడంలో గాలి నాణ్యత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కోట్లాది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవం సందర్భంగా గాలి శుద్ధి కోసం కొత్త పద్ధతులను అమలు చేసింది. ప్రయాగ్‌రాజ్ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేందుకు జపాన్‌లో ప్రాచుర్యం పొందిన మియావాకి' సాంకేతికతను ఉపయోగించారు. ఈ పద్ధతిలో, తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను నాటుతూ, అధికంగా మొక్కల పెరుగుదల సాధించడం ప్రధాన లక్ష్యం. ఈ విధానం ద్వారా, అధికారులు మొత్తం 18.50 ఎకరాల్లో పది పచ్చటి ప్రదేశాలను అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్టు కింద, వట వృక్షం (బనియన్), వెప (నేమ్), చింతచెట్టు (తమరిండ్), ఉసిరి (ఇండియన్ గూస్బెర్రీ), బంబూ (వేగుచెక్క), పిప్పల (పీపల్) వంటి 63 పుట్టగతమైన మొక్కల 5 లక్షల నాట్లను నాటారు. ఈ మొక్కల పెంపకం కోసం రూ. 6 కోట్లను వెచ్చించారు. ఈ పద్ధతిలో నాటిన మొక్కలు కేవలం రెండు సంవత్సరాల్లోనే ఎదిగి చిన్న అటవుల రూపం దాల్చాయి. ఈ మైక్రో అటవీ ప్రదేశాలు ఇప్పుడు గాలిని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ చెట్లు వాతావరణంలో ఆమ్లజనకాన్ని విడుదల చేస్తూ, గాలి నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి. మహాకుంభమేళాలో భాగంగా ఇలాంటి కొత్త పద్ధతుల ద్వారా భక్తులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే కాకుండా, ప్రకృతి పరిరక్షణకు కూడా సహకరించారు.

## నితీష్ తనయుడు రాజకీయ అరంగేట్రం..!



**బీహార్** ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీష్ కుమార్ ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రం చేయనున్నారా? త్వరలోనే ఆయన జేడీయులో చేరనున్నారా? బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. హోలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తారని.. ఆ మేరకు ముహూర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు. బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన దివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు. జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి జేడీయు, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి కోరుతున్నారు.

## రెడ్‌క్రాస్‌కు నలుగురు ఇజ్రాయిలీ మహిళా సైనికుల అప్పగింత

**గాజా సిటీ :** తమవద్ద బందీలుగా వున్న నలుగురు ఇజ్రాయిలీ మహిళా సైనికులను హమాస్ కార్యకర్తలు శనివారం గాజాలోని రెడ్‌క్రాస్‌కు అప్పగించారు. అప్పగించడానికి ముందు వారిని జనాల ఎదుట ప్రదర్శనగా తీసుకువెళ్లారు. గాజా నగరంలోని పాలస్తీనా స్క్వేర్ వద్ద గల వేదికపై నిలుచుని ఆ నలుగురు మహిళలు నవ్వుతూ వేలాదిమంది ప్రజలకు చేయి ఊపుతూ కనిపించారు. వారందరూ 20ఏళ్ళ లోపు వయస్సు వారే. అనంతరం వారు అక్కడ వేచి వున్న రెడ్‌క్రాస్ వాహనాల్లో వెళ్ళిపోయారు. మరోవైపు, ఇందుకు ప్రతిగా ఇజ్రాయిల్ 70మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అయితే వారిని తిరిగి గాజా లేదా వెస్ట్ బ్యాంక్‌కు వెళ్ళేందుకు అనుమతించడం లేదు. ఈజిప్ట్ ప్రభుత్వ కహెరా టివి ఈ మేరకు వెల్లడించింది. వారందరూ రాఫా సరిహద్దుల్లో ఈజిప్ట్ వైపునకు చేరుకుంటున్నారని తెలిపింది. హమాస్ చెరలో బందీగా వున్న సామాన్య మహిళ ఒకరు విడుదలై తమ వద్దకు చేరేవరకు పాలస్తీనా ఖైదీలను ఉత్తర గాజాలోకి తిరిగి వెళ్లనివ్వబోమని ఇజ్రాయిల్ తెలిపింది. అయితే యహూద్‌ను వచ్చే వారం విడుదల చేస్తామని తాము మధ్యవర్తులకు చెప్పామని హమాస్ సీనియర్ అధికారి తెలిపారు. కాగా ఇది చిన్న విషయమేనని ఈజిప్ట్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. అయినా ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇదిలావుండగా, ప్రధాని నెతన్యాహు కార్యాలయం బందీల విడుదల కార్యక్రమ వీడియోను విడుదల చేసింది. ఇజ్రాయిల్ ఆర్మీ బేస్ వద్ద వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్న దృశ్యాలు అందులో వున్నాయి. శనివారం బందీల విడుదల వుందని తెలిసిన వెంటనే వారిని చూసేందుకు ఉదయం నుండే టెల్ అవీవ్‌లో, గాజా సిటీలో ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. అక్కడ పరిస్థితులను ఎప్పటికప్పుడు లైవ్‌లో చూపిస్తూ ఇజ్రాయిల్ టివి ప్రసారం చేసింది. ఇజ్రాయిల్ ఆర్మీ ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి టివిలో మాట్లాడుతూ, యువతులైన ఆ నలుగురు బందీలను అలా ప్రదర్శనగా చూపించడాన్ని తీవ్రంగా నిరసించారు. గత ఆదివారం కాల్పుల విరమణ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ముగ్గురు బందీలు విడుదలయ్యారు. ఇందుకు బదులుగా 90మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేశారు. వీరిలో అందరూ మహిళలు, పిల్లలే.

## డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

**వాషింగ్టన్:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్ విషయమై ఆయన తన అభిప్రాయాన్ని గట్టిగానే వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం తెలిపింది. ఇప్పటికే ట్రంప్ పలుమార్లు గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే విషయమై ఈ ఇద్దరి మధ్య చర్చ జరిగింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నట్లు ట్రంప్ చెప్పగా.. దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు. ఇక తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానితో ట్రంప్ దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు కూడా పాల్పడినట్లు అధికారులు తెలిపారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తామని ఈ ఫోన్‌కాల్‌లో ట్రంప్ హెచ్చరించినట్లు కథనం తెలిపింది.

## పార్ట్ టైమ్ జాబ్స్ మానేస్తున్న భారతీయ విద్యార్థులు

**అమెరికా** లో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్న భారతీయ విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నారు. స్టూడెంట్ వీసా (ఎఫ్-1) కలిగి ఉన్న వీరు యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోనే ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. కానీ చాలామంది విద్యార్థులు గ్యాస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, రిటైల్ స్టోర్లలో పార్ట్ టైమ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ట్రంప్ వీరిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం వలసల విషయంలో కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. విదేశీ విద్యార్థులు యూనివర్సిటీ నియమాలు ఉల్లంఘించి, క్యాంపస్ వెలుపల అనుమతి లేకుండా ఉద్యోగాలు చేస్తుండటంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇలా బయట ఉద్యోగాలు చేయడం నిబంధనలకు విరుద్ధమని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే తనిఖీలు చేపట్టడం మొదలుపెట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యార్థులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ట్రంప్ ఆదేశాలు ఇవ్వడం తో ఈ తనిఖీల్లో పట్టుబడితే, వారి స్టూడెంట్ వీసాలను రద్దు చేస్తామని, తక్షణమే స్వదేశాలకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో తీవ్ర భయం నెలకొంది. పార్ట్ టైమ్ ఉద్యోగాలు మానేయాలని, నిబంధనలు అతిక్రమించకుండా ఉండాలని యూనివర్సిటీలు తమ విద్యార్థులకు సూచిస్తున్నాయి. మొత్తానికి, ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు విదేశీ విద్యార్థుల జీవితాలను గడ్డు పరిస్థితుల్లోకి నెట్టుతున్నాయి.

## 15 హామీలతో ఆప్ తుది మేనిఫెస్టో విడుదల




**ఢిల్లీ** ఎన్నికల యుద్ధంలో గ్యారంటీ వార్ కొనసాగుతోంది. ఎన్నికల హామీల విషయంలో ఆప్, బీజేపీ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. బీజేపీ మూడు మేనిఫెస్టోలు విడుదల చేసి ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్నో పథకాలను ప్రకటించింది. దీనికి కౌంటర్‌గా కేజ్రీవాల్ కూడా కొత్త ఎత్తుగడ వేశారు. ఇన్నాళ్లు ఒక్కో పథకాన్ని ప్రకటిస్తూ వచ్చిన ఆమ్‌ఆద్మీ చీఫ్ కేజ్రీవాల్, పూర్తిస్థాయి మేనిఫెస్టోని ప్రకటించారు. 15 గ్యారంటీలను ఆయన ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే మా తొలి ప్రాధాన్యత అని అన్నారు కేజ్రీవాల్. %-% మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు నెలకు రూ.2100 ఇస్తామన్నారు.వాటర్ మాఫియాకు చరమగీతం పాడుతానని కేజ్రీవాల్ ప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు సంజీవని యోజన పథకం అమలు చేస్తామన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అంబేద్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, ఢిల్లీ మెట్రోలో 50% రాయితీ కల్పిస్తామని తెలిపారు. 24 గంటల పాటు ఉచిత మంచినీటి పథకం , యమునా నదిని కాలుష్య రహితంగా చేయడం.. ఢిల్లీ రోడ్లను బాగు చేయడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. మోదీ.కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డారు బీజేపీ నేతలు యమునా నది జలాలు విషతుల్యం కావడానికి ఆప్ పాలనే కారణమన్నారు. పంజాబ్‌లో అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి కేజ్రీవాల్ బాధ్యత వహించాలంటూ ఆందోళన చేపట్టారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు పొరుగున్న ఉన్న హర్యానా , యూపీ బీజేపీ ప్రభుత్వాలు కలుషిత జలాలను విడుదల చేస్తున్నాయని కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు.. ఈసీకి ఫిర్యాదు చేశారు. అయితే కేజ్రీవాల్ మరో కొత్త డ్రామా మొదలుపెట్టారని బీజేపీ విమర్శించింది.

## వైఎస్ జగన్ మార్గంలో అస్సాం సీఎం



**అస్సాం** ముఖ్యమంత్రి హేమంత బిశ్వ శర్మ.. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అనుసరిస్తున్నారు. హిమాలయాలు, బ్రహ్మపుత్ర నదీ లోయ మధ్య సువిశాలంగా విస్తరించిన అస్సాం రాష్ట్రానికి దిబ్రూగఢ్‌ను రెండవ రాజధానిని చేస్తానని ప్రకటించడంతో పాటు తేజ్‌పూర్‌లో మరో రాజ్‌భవన్, సిల్చార్‌లో చీఫ్ సెక్రటరీ కార్యాలయంతో పాటు మినీ సెక్రటరియట్ నిర్మిస్తానంటూ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రసంగంలో సీఎం కీలక ప్రకటన చేశారు. రానున్న మూడేళ్లలో దిబ్రూగఢ్‌ను 2వ రాజధానిగా అభివృద్ధి చేస్తామని, తేజ్‌పూర్‌ను రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి 3 రాజధానుల పేరుతో తీసుకున్న నిర్ణయం అప్పట్లో విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది. కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరికొత్త రాజధానిగా 'అమరావతి'ని నిర్ణయించగా, జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన వికేంద్రీకరణ పేరుతో విశాఖపట్నం, కర్నూలు నగరాలను కూడా రాజధానులుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడం ద్వారా ఆ నగరాన్ని జ్యుడీషియల్ క్యాపిటల్ (న్యాయ రాజధాని)గా, విశాఖపట్నంలో సెక్రటరియట్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ నగరాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ (పాలన రాజధాని)గా, అమరావతిలో అసెంబ్లీ కార్యకలాపాలు కొనసాగించడం ద్వారా ఆ నగరాన్ని లెజిస్లేటివ్ క్యాపిటల్ (శాసన రాజధాని)గా తీర్చిదిద్దుతానని తెలిపారు. అయితే అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దడం కోసం రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సమీకరించి, పాలనా రాజధానిని పూర్తిగా విశాఖపట్నంకు తరలించాలన్న నిర్ణయంపై నిరసనలు వ్యక్తమయ్యాయి. మరోవైపు న్యాయస్థానాల్లోనూ కేసులు దాఖలవగా, హైకోర్టు ఈ నిర్ణయానికి బ్రేకులు వేసింది. దీంతో మూడు రాజధానుల నిర్ణయం ముందుకు కదల్లేదు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్ అధికారాన్ని కోల్పోవడంతో మూడు రాజధానుల నిర్ణయానికి శాశ్వతంగా ఫుల్ స్టాప్ పడింది.

## మహా కుంభమేళాలో పుణ్యస్నానమాచరించిన అమిత్‌షా



ప్రపంచంలో అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం అయిన మహాకుంభమేళాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పుణ్యస్నానాలు చేశారు. ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన అమిత్ షాకు యూపీ సీఎం యోగి స్వాగతం పలికారు. ఆ తర్వాత ఏడుగురు సాధువులతో కలిసి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. ఇందులో భాగంగా ఆచమనం చేసి, తర్పణం అర్పించారు. ఈ కార్యక్రమానికి యూపీ సీఎం యోగి, యోగా గురు రామ్‌దేవ్, పలువురు ప్రముఖ సాధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహాకుంభమేళాలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పుణ్య స్నానమాచరించారు. పవిత్ర స్నానం చేసిన అమిత్ షాకు సాధు ప్రముఖులు తిలకం దిద్దారు. ఆయనతోపాటు ఆయన చిన్నారి మనవడికి కూడా సాధు సంతువులు తిలకం దిద్దారు. చీఫ్ జై షా కుమారుడు ఈ ప్రోగ్రామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ చిన్నారిని సాధువులు ఆశీర్వదించారు.అమిత్ షా, తన సతీమణి సోనాల్ షా, కుమారుడు జై షా, తన చిన్నారి మనవడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి త్రివేణి సంగమ ఘాట్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం సాగింది. ఆ తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమానికి అమిత్ షా అర్చన చేశారు. గంగామాతకు హారతి ఇచ్చారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో ఇది 15వ రోజు. ఇప్పటికే కుంభమేళాకు 13 కోట్లకుపైగా భక్తులు హాజరయ్యారు. ఫిబ్రవరి 5వ తేదీన మహాకుంభమేళాకు ప్రధాని మోదీ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు అమిత్ షా రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఈ నెల 29న, 100వ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

ఈ నెల 29న, 100వ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. ఓ స్పెషల్ రాకెట్ ద్వారా శాటిలైట్ ప్రయోగంతో ఈ సెంచరీ స్పెషల్ ఉండనుంది. ఈ ప్రయోగంతో అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో కొత్త మైలురాయిని చేరుకోనుంది ఇస్రో.ర్వం సిద్ధం 2025లో తొలి ప్రయోగం కమ్ వందో రాకెట్ ప్రయోగానికి ఇస్రో%ా%రెడీ వన్ టూ త్రీ అంటోంది. ఈ కీలక రాకెట్ ప్రయోగానికి ఇస్రో సైంటిస్టులు ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా జీఎస్ఎల్వీ ఎఫ్ -15 రాకెట్‌తో ఎన్వీఎస్ -02 నావిగేషన్ ఉపగ్రహాన్ని%ా%జియో ట్రాన్స్‌మిషన్ ఆర్బిట్‌లోకి పంపనుంది. దీనికోసం శ్రీహరికోటలోని షార్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రయోగం విశేషాలేంటో తెలుసుకుందాం.

# కుక్క పిల్లలకు బారసల



**మెట్ పల్లి (మన వెలుగు) జనవరి 27 :** మసనుషుల మధ్యనే ప్రేమానురాగాలు కరువవుతున్న ఈ ఆధునిక కాలంలో కుక్క పిల్లలకు బారసల చేసిన ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మెట్ పల్లి పట్టణంలోని గ్రంధాలయం సమీపంలో ఉంటున్న సాంధారకారి ఆనంద్ భాగ్యరేఖ దంపతులు గత కొన్ని రోజుల క్రితం ఫీజు జాతికి చెందిన రెండు కుక్కపిల్లలను తెచ్చుకున్నారు.మనుషులకు చేసినట్టుగానే ఆ కుక్క పిల్లలకు ఉయ్యాలలో పెట్టి ఘనంగా బారసల చేసి చార్లీ, హోవి అని నామకరణం చేసి కొత్త బట్టలు తొడిగారు. అనంతరం బంధువులను, చుట్టుపక్కల వారిని పిలిచి ఘనంగా విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం



**గొల్లపెల్లి (మన వెలుగు) జనవరి 27 : గొల్లపల్లి** మండలం ఆత్మకూరు గ్రామ శివారులో గల ఎర్రకుంట చెరువు లో గుర్తు తెలియని ఓవ్యక్తి మృత దేహం లభ్యం అయింది. మృతుడికి 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటాడని, మృతుడు కాఫీ రంగు నైట్ ప్యాంటు, ఎరుపు మరియు గోధుమ రంగు డబ్బాలు గల షర్ట్ ధరించి ఉన్నాడని, దీనిపై ఆత్మకూరు గ్రామ పంచాయ తీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు..ఈ మృతదేహాన్ని గుర్తు పట్టినవారు ధర్మపురి సిఐ సెల్ :8712656817 లేదా గొల్లపెల్లి ఎస్ఐ 8712656826 తెలపాలని పోలీసులు సూచించారు.

## ప్రజాసేవకుడికి సమాజ్ భూషణ్ అవార్డు ప్రధానం



**ముధోల్ (మన వెలుగు) జనవరి 27 :** నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారికి సేవలందించినందుకు గుర్తింపు గా ముధోల్ కు చెందిన గడ్డం సుభాష్ కు ప్రశంసా అవార్డు దక్కింది. సోమవారం మహారాష్ట్రలోని ముదే?డ్ తాలూకాలో జరిగిన సమావేశంలో శాసకీయ సమాజ్ భూషణ్ అవార్డును మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చవాన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం ప్రజల సేవలకే తాను ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకి సేవలందిస్తూ అవార్డు పొందినందుకు తోటి మిత్రులు, గ్రామస్తులు ఆయనను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

## రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు



**ముధోల్ (మన వెలుగు) జనవరి 27 :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ని ఆయా మండలాల రహదారుల ని ర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుం డి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడా రు.ముధోల్ నియోజకవర్గంలోని కుం టాల మండలంలోని కుంటాల నుండి దౌనెల్లి వరకు రూ. కోటి 90 లక్షలు, తానూర్ మండలంలోని కోలూర్ మీదు గా మహారాష్ట్ర బాడర్ వరకురూ.ఐదు కోట్ల 90 లక్షల నిధు లు మంజూరైన ట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబా టులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. నిధులు మంజూ రుకు కృషిచేసిన పం చాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు

# గుల్బారం గుబాలిస్తున్న పట్టించుకోని అధికారులు

### - రెండు రోజులు తాగకపోతే మూర్ఛావ్యాధి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 27 :** బాసర ముధోల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ కల్లుకు బానిసైన వారు కోకొల్లలు. వీరు ఏ తీర్థ యాత్రలకు వెళ్లరు. ఈ కళ్ళు దొరకని లభించే ప్రాంతానికి అసలే వెళ్లరు. ఎందుకంటే ఈ కల్లులో కలిపే క్లోఫ్రామ్ వారి మెదడుని కంట్రోల్ చేయలేక మూర్ఛ వచ్చి పడిపోతారు. గతంలో ఆష్ట గ్రామానికి చెందిన కొందరు వ్యవసాయ దారులు తిరుపతి పయనం అయ్యారు. వారికి సరైన సమయంలో ఆ కళ్ళు లభించక పోవడంతో దైవ దర్శనానికి వెళ్లిన వారు మధ్యలో నుంచి తిరిగి వచ్చేసారు. ఇప్పటికైనా ఆబ్కారి అధికారులు మేలుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఆష్ట గ్రామంలో గౌడు లేకపోవడంతో అక్కడ పని చేసే వ్యక్తులు కల్లును కెమికల్స్ వాడి కల్లును తయారు చేసి అమ్మడం ద్వారా కొందరు అనారోగ్యం పాలు కాగా, ఇంకొందరు వేరే ఊరికి వెళ్లి కల్లుని సేవిస్తున్నారు.ఇది సేవించక పోతే కేవలం రెండు రోజుల్లోనే మూర్ఛ వ్యాధికి లోనయిన వారు ఎందరో. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# పిల్లలకు అండగా మేముంటాం

### - ముధోల్ తహసీల్దార్, ఎంపీడీఓ హామీలు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 27 :** ముధోల్ మండలం ఆష్ట గ్రామంలో తల్లిని కొడుకు హత్య చేసిన ఘటనలో భాగంగా అనాధలైన పిల్లల కోసం మేమున్నాం అంటూ ముందుకొచ్చారు తహసీల్దార్ మరియు ఎంపీడీఓ. ఉదయం ఏడు గంటలకే ఆష్ట గ్రామానికి చేరుకున్న తహసీల్దార్ వివరాలు అడిగి తెల్సుకొని పిల్లల భవిష్యత్తుకు నూతన మార్గం వేయాలని నిశ్చయించుకున్నట్టు తెలిపారు.వారి తల్లి కరోనా సమయంలో మరణించడంతో పిల్లల పాలన వృద్ధురాలు ఈరాబాయి(75) చూసుకునేదని, బాలాదుర్ గా తిరిగే తన చిన్న కొడుకు మధ్యానికి బానిసై రోజు వేదిస్తూ ఉండేవాడని, పిల్లలను పనికి వెళ్ళమని బలవంతం చేసేవాడని, బడికి వెళ్లే పిల్లలను కూలి పనికి వెళ్ళమని పంపే ఏ తల్లిదండ్రులకైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. ఏదైనా మంచి హాస్టల్ లో చేర్పించి ఇద్దరు పిల్లలను చదివిస్తానని హామీ ఇచ్చారు ఐదు వేయిల రూపాయల నగదుతో పాటుగా ఇంటికి కావాల్సిన సరుకులు అందజేశారు.తహసీల్దార్ తో పాటుగా కార్యాలయ సిబ్బంది సర్పంచ్ నల్ల సుకన్య రమేష్, మాజీ సర్పంచ్ అశోక్, రావుల శ్రీనివాస్, కంటి వైద్య నిపుణులు డా. రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

**పిల్లల భవిష్యత్తుకు కొత్త బాటలు ఎంపీడీఓ శివకుమార్...**

ఎంపీడీఓ మాట్లాడుతూ కన్న తల్లినే చంపిన దూర్మార్గుడు పిల్లలను చూసుకుంటాడనే నమ్మకం ఎవరికి ఉండదని ఇలాంటి పరిస్థితిలో మేమే ఆ పిల్లలకు అండగా ఉంటామని పిల్లలకు రేషన్ కార్డు మంజూరు అదే విధంగా తమ చదువులకు కూడా కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఐదువేయిల రూపాయల నగదు అందజేస్తూ గ్రామంలో ఉన్న యువకులు ముందుకొచ్చి ముసలమ్మ అంత్యక్రియలు జరపడం వివిధ సాంఘీక మాధ్యమాల ద్వారా పైసలు పోగు చేసి కుటుంబానికి పిల్లలకు ఆసరాగా నిలవడం తమకు సంతోషాన్ని కలిగించిందని ఇలాంటి కార్యక్రమాలలో పార్టీలకు కుల మతాలకు అతీతంగా అందరూ ఏకమై ఈ కార్యాన్ని ముందు ఉండి నడిపించడం నిజంగా హర్షధాయకం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామం సెక్రటరీ గంగాధర్ ఇరవై ఐదు కిలోల బియ్యన్ని విరాళంగా ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు.

**వాళ్ళు మా బిడ్డలు:ఐసీడిఎస్ సూపర్వైజర్ ఉమ...**






పిల్లలకు ఎలాంటి లోటు పాట్లు రానివ్వకుండా చూస్తామని ఐసీడిఎస్ సూపర్వైజర్ ఉమ తెలియజేసారు. వారు ఎక్కడున్నా నెలకు ఒకసారి వచ్చి విజిట్ చేయడం బాధ్యతగా తీసుకుంటామని తెలియజేస్తూ ఇంటికి కావాల్సిన వంట సమాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దమయంతి, సంగీత,దేవకీ పాల్గొన్నారు.

## వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 27 :** నియోజకవర్గంలోని కూకట్ పల్లి ఇండస్ట్రీ పరిధిలోని "గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ కాంటాక్ట్ ఆఫీస్"హౌసింగ్ బోర్డ్, లులు మాల్ లో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, అబ్బాస్ సెక్యూరిటీ కార్మికుడు... అబ్బాస్ కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ కు రావలసిన గత సంవత్సరం నవంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్




హుటాహుటిన గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి గత సంవత్సరం నవంబర్ నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## నాగోబా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఆదిలాబాద్ (మన వెలుగు) జనవరి 27 :** ఆదిమా గిరిజనుల ప్రాచీన సంస్కృతి సాంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే నాగోబా జాతర ఉత్సవాలకు సూచకంగా నిర్వహించే మహా పూజను పురస్కరించుకొని, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు 8 రోజులపాటు అదిలాబాద్ జిల్లా కేస్లాపూర్, లో నిర్వహించే ఆదిశేషుని నాగోబా జాతర దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చిపెట్టిందని,మంత్రి సురేఖ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కెస్లాపూర్ లో కొలువైన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ఉత్సవాలను ప్రభుత్వ పండుగగా గుర్తించింది. ఆదివారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా, ఎస్పీ గౌస్ అలం, ఉట్నూర్ ఏఎస్పి కాజల్ నాగోబా ఆలయాన్ని దర్శించుకుని జాతర ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చే భక్తుల కోసం ఘనంగా ఏర్పాట్లు ఉండా లని, లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వ యం చేయాలని సూచించారు.నాగోబా జాతర ఉత్సవాలను ఆదివాసీలు సంప్రదాయ, ఆచార వ్యవ హారాలతో నిర్వహించను న్నారు. ఇప్పటికే పవిత్ర గోదావరి జలాన్ని కాలినడకన తీసుకొని వచ్చిన మెస్రం వంశస్థులు శనివారం కేస్లాపూర్ కు చేరుకోనున్నారు. 28వ తేదీన రాత్రి పది గంటలకు మహా పూజ తో జాతర ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆదివాసీలు తీసుకువచ్చిన పవిత్ర గంగాజలాలతో నాగోబాను అభిషేకించ నున్నారు. ఈ జాతర ఉత్సవాలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో గిరిజనులు తరలిరానున్నారు.

## ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

### - బాసర ట్రిపుల్ ఐటీ లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన



**ముధోల్ (మనవెలుగు) జనవరి 27 :** బాసర్ ట్రిపుల్ ఐటీ వద్ద కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా, గత ప్రభుత్వాలు వారి ఆర్థిక హక్కులను అన్యాయంగా చూపించి, చిన్నచూపు చూసినట్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుమారు 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూజీ సి పే స్కేల్ తో కూడిన గౌరవ వేతనం, బేసిక్, డి.ఎ, హెచ్.ఆర్ మరియు 3% ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో, బాసర్ ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద 1 గంట పాటు నిరసన తెలిపిన వారు, తమ సమస్యలను పరిష్కరించకుండా కొత్త నియామకాలు చేపడితే, తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కంది రైతు పంట కొనుగోలు పరిమితి పెంపు

### - వ్యవసాయ శాఖ కమిషనర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే

**ముధోల్ (మన వెలుగు) జనవరి 27 :** కంది పంటను (తొగరి పంట) ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా ఎకరానికి మూడు క్వింటాళ్ల 30 కిలోలు కొనుగోలు చేయాలని పరిమితి ఉండడంతో ఇటీవల రైతులు పరిమితి పెంచాలని విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వ్యవసాయ శాఖ కమిషనర్ తో మాట్లాడారు. ఎకరానికి 6 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యలపై స్పందించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ, మరింత పరిమితిని పెంచేలా పాటుపడతా నన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అన్ని పంటలను కొంటా మన్నారు.రాష్ట్రంలోనే మొదటిసారిగా ముధోల్ నియోజకవర్గం లో కందుల కొనుగోలు సెంటర్లు ప్రారంభించడం జరిగిందన్నారు. తానురు, కుబీర్ తో పాటు అన్ని ప్రాంతాల్లో కంది అంతర పంట వేయడంతో పాటు, కొన్ని ప్రాంతాల్లో మొత్తం పంటను వేస్తారన్నారు.

## విట్యాలలో రైఫ్రిజిరేటర్ పేలి ఆస్తి నష్టం

### - రెండు లక్షల వరకు ఆస్తి నష్టం



**రంగారెడ్డి (మన వెలుగు) జనవరి 27 :** షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం విట్యాల గ్రామంలో రిఫ్రిజిరేటర్ పేలింది. సోమవారం సాయంత్రం విట్యాల గ్రామంలోని మహమ్మద్ మహమ్మద్ అనే వ్యక్తి ఇంట్లో గోద్రెజ్ కంపెనీకి సంబంధించిన రిఫ్రిజిరేటర్ పెద్ద శబ్దంతో పేలడంతో ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కంప్యూటర్ తదితర వస్తువులు దగ్ధం అయ్యాయి. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు మహమ్మద్ మహమూద్ తెలిపారు. సాయంత్రం వేళ ఇంట్లో అకస్మాత్తుగా రిఫ్రిజిరేటర్ నుండి పొగలు రావడం అలికిడి కావడంతో ఏం జరిగిందో అని రిఫ్రిజిరేటర్ డోర్ తెరవగానే పెద్ద శబ్దంతో పేలిపోయిందని ఇంట్లో వ్యక్తులకు ఎవరికి గాయాలు కాలేదని, ముఖ్యంగా ఈ సమయంలో ఇంట్లో సభ్యులు బయట ఉండడం పిల్లలు బయట ఆడుకుంటున్నారని తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు..

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం



**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 27 :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారు వరద కాలువ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గుర్తు తెలియని ఓమహిళ శవం లభ్యం అయింది. ఈ మహిళ వయసు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహాన్ని గుర్తు పట్టినవారు గంగాధర ఎస్ఐ సెల్ : 8712670768, సిఐ సెల్ : 8331940542 సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి ఐదు నెలల జైలు శిక్ష


**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) జనవరి 27 :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన చిట్టపురం పోషన్న 58 సంవత్సరాలు అనే వ్యక్తి ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో సోమవారం నిందితుడికి 5 నెలల జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి నీలి తీర్పునిచ్చినట్లుచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని డిఈఓకు మధ్యాహ్న భోజనం వర్కర్ల వినతి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 27 :** మధ్యాహ్నం భోజనం వంట చేసే వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకుల హామీ మేరకు నెలకు రూ.10వేల వేతనం ఇవ్వాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ.25రూపాయలు మెన్ చార్జీలు చెల్లించాలని, ఇప్పుడు చెల్లిస్తున్న రేట్లతో వంట చేయలేమని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారదలు తెల్పిచెప్పారు.ఏఐటీయుసీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారద, యూ. రాజు, కె. జగన్,ఏ ఐ టీ యూ సీ నాయకులు జగిత్యాల జిల్లా విద్యాధికారికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ, శారదలు మాట్లాడుతూ మార్కెట్లో కోడిగుడ్డు ధర 8 రూపాయలుంటే ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుందని ఒక్క కోడిగుడ్డుకు 3 రూపాయలు నష్టంతో మధ్యాహ్న భోజనం వర్కర్లు విద్యార్థులకు అందించలేరని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలతో భోజనం పెట్టలేరని ఆయన పేర్కొన్నారు.వంట కార్మికులను తొలగించకుండా జిఓ జరిచేయాలని వారు డిమాండ్ చేశారు.వంట సందర్భంగా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాల కోసం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. గత 9నెలలుగా పెండింగులో ఉన్న కోడిగుడ్డు బిల్లులను వంట కార్మికులకు వెంటనే చెల్లించాలని పద్మ, శారదలు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు రాగి జావ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి పారితోషికం ఇవ్వడం లేనందున జావా పిల్లలకు అందించలేమని వారు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టరెట్ వద్ద మధ్యాహ్నం భోజనం వర్కర్లు, ఏ ఐ టీ యూ సీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,జిల్లా ఉపాధ్యక్షులు మునుగురి హన్మంత్, భూమేష్, జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్, మధ్యాహ్న భోజనం వంట కార్మికులు శారద, బీ.లక్ష్మి, మల్లేశ్వరి,కె.లక్ష్మి,జరినబేగం , లత, రాధ,అనూష,పద్మ, దేవక్క,హారిక,రజిత, జయశ్రీ, గంగు,కవిత,భాగ్య,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## టిక్‌టాక్ కొనుగోలు రేసులో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ కంపెనీ




టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. అమెరికాలో చైనా సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ వ్యాపారాన్ని కొనేందుకు చాలామందే పోటీపడుతున్నారు. ఈ జాబితాలో ప్రఖ్యాత అమెరికా కంపెనీలు, బిలియనీర్లతో పాటు ఒక విఖ్యాత యూట్యూబర్ కూడా ఉన్నాడు. ఆ వివరాలు తెలియాలంటే ఈ కథనాన్ని చదవాల్సిందే. టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. టిక్‌టాక్‌కు కొత్త సీఈఓగా అవకాశం లభిస్తే తాను సంతోషిస్తానన్నారు.ఒక ప్రైవేట్ జెట్‌లో కూర్చుని మిస్టర్ బీస్ట్ ఈ కామెంట్స్ చేశారు. మిస్టర్ బీస్ట్ ప్రపంచంలోని టాప్ యూట్యూబర్లలో ఒకరు. ఆయన యూట్యూబ్ ఛానల్‌కు కోట్లాది మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఆయన పోస్ట్ చేసే ఒక్కో వీడియోకు కోట్లాది వ్యూస్ వస్తుంటాయి. మిస్టర్ బీస్ట్ తన కొత్త ఫాలోవర్లలో పలువురిని ఎంపిక చేసి లక్షలాది రూపాయల ప్రైజులు ఇస్తుంటారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం డొనాల్డ్ ట్రంప్‌కు భారీగా విరాళాలను మస్క్ ఇచ్చారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అమెరికా ప్రభుత్వంలోని గవర్నమెంట్ ఎఫీషియెన్సీ విభాగం (డోజ్) సారథిగా మస్క్ నియమితులు అయ్యారు. ట్రంప్‌కు సన్నిహితుడు కావడంతో మస్క్‌కే టిక్‌టాక్‌ను అమ్మేయాలని చైనా ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే మస్క్ చేతిలో ఎక్స్ (ట్విట్టర్) ఉంది. దానికి టిక్‌టాక్ తోడైతే .. అపర కుబేరుడు మస్క్ సోషల్ మీడియా వ్యాపారం మరింత జోరును అందుకుంటుంది. ఒరాకిల్.. ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ కంపెనీ. ఇది మొదటి నుంచీ ట్రంప్ బాగా మద్దతు అందిస్తోంది. ట్రంప్‌కు అత్యంత

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

### - విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు



**తీగల గుట్టపల్లి (మన వెలుగు) జనవరి 27 :** ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తీగల గుట్టపల్లి లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం రోజున మేయర్ సునీల్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ఆలోచన చేసిన మహనీయుల్లో అంబేద్కర్ ఒకరన్నారు. దేశానికి అంబేద్కర్ చూపిన మార్గం, రాజ్యాంగం నేడు దిక్సూచిలా మారిందన్నారు. అంటరానితనం, కుల వివక్ష , స్వేచ్ఛ, సమానత్వం పై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. విగ్రవిష్కరణ కార్యక్రమ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమా రమణారెడ్డి, సతీష్ , దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కైలాస నవీన్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం తీగలగుట్టపల్లి నాయకులు జంగపెల్లి వినోద్ కుమార్ ,జకినపల్లి రాజు ,నెరవట్ల మధు ,నీరుకుల్ల మహేందర్,కన్నం నవీన్ సంయుక్త కొంకటి ప్రవీణ్ ,నీరుకుల్ల కళ్యాణ్ , జంగం వినయ్,ఆరెపల్లి సిద్ధార్థ్ లతోపాటు మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య , కవంపల్లి రవీందర్,నీరుకుల్ల అనిల్ కుమార్ అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులుసుద్దాల లక్ష్మణ్ సముద్రాల అజయ్, జిల్లా అధ్యక్షులు గొష్కి శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఆనందరావు రాష్ట్ర ప్రణాళిక టి ఏ వై ఎస్ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## భూమి సాగును అడ్డుకుంటున్న వ్యక్తులకు నోటీసులు

### - బైండోవర్ చేసేందుకు చర్యలు




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 27 :** దళిత రైతు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిని కొందరు వ్యక్తులు అడ్డుకుంటూన్నారని బాధితుడు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు ఆయనకు బాసటగా నిలిచిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. తన భూమిలో నాటువేయకుండా చేస్తున్నారని నేను మొఖాపైకి వెళ్లేలా చూడాలని జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు కల్లేపల్లి గంగయ్య జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను సోమవారం వేడుకున్నారు. స్పందించిన ఎస్పీ జగిత్యాల రూరల్ తహసీల్దార్ కు ఫోన్ చేసి గంగయ్య సమస్యను పరిష్కరించాలని అదేశించారని గంగయ్య విలేకరులకు తెలిపారు.సోమవారం ప్రజావాణిలో సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ గంగయ్య అదనపు కలెక్టర్ బి. ఎస్. లత కు వినతిపత్రం ఇవ్వగా జిల్లా ఎస్పీని కలవాలని ఆమె సూచించడంతో ఎస్పీని కలిసి విన్నవించగా తహసీల్దార్ కు ఫోన్ చేయడంతో గంగయ్య రూరల్ తహసీల్దార్ ను కలిసి జరిగిన సంఘటన వివరించగా అడ్డుకుంటున్న వ్యక్తులకు 3 రోజుల్లో నోటీసులు ఇస్తామని చెప్పారని గంగయ్య వివరించారు. కల్లేపల్లి గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం గూట్రాజ్ పల్లి గ్రామంలో 439/12 సర్వేనంబర్ లో 19 గుంటల పట్టభూమి ఉండగా దానికి అనుకుని ఉన్న కొంత భూమిని తహసీల్దార్ సూచించిన మ్యాప్ ప్రకారం చదును చేసుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటుంటే తమ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కల్లేపల్లి లచ్చయ్య, గంగాధర్, గంగవ్వ, గౌరవ్వలు అడ్డ వస్తున్నారని వారికి తమ గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిది సహకరిస్తు ఇబ్బందులకు గురి చేస్తుండడంతో నేను పొలం నాటువేసుకోలేదని తెలిపారు. అడ్డుకుంటున్న విషయమై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన ఆ నాయకుడి ప్రోద్భలంతో ఎవరిని దున్నకుండా చేస్తున్నాడని పోలీసులకు పిర్యాదు చేస్తే వారిపై కేసులు నమోదు చేసినప్పటికీ నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. భూమిపై ఆధారపడి తమ కుటుంబం జీవనం సాగిస్తున్నామని, భూమిని సాగుచేసుకునేలా చూడాలని జిల్లా ఎస్పీ సూచనల మేరకు గంగయ్య జగిత్యాల రూరల్ తహసీల్దార్ ను సోమవారం కలిసి సమస్య విన్నవించగా అట్టి వ్యక్తులకు నోటీసులు పంపించి బైండొవర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గంగయ్య తెలిపారు.

## టాప్ 10లో నాలుగు సంస్థల ఎంక్యాప్ రూ. 1.25 లక్షల కోట్లు హాంఫట్




దలాల్ స్ట్రీట్‌లో మదుపరులల్లో బలహీన సెంటిమెంట్ల నేపథ్యంలో క్రితం వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్ 10 సంస్థల్లో నాలుగు సంస్థలు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ. 125397.45 కోట్లు కోల్పోయాయి. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయింది. క్రితం వారం బిఎస్ఇ ఇండెక్స్ సెన్సెక్స్ 428.87 పాయింట్లు (0.55 శాతం), ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ 111 పాయింట్లు (0.47 శాతం) నష్టపోయాయి. మార్కెట్‌లో సానుకూల పరిస్థితులు నెలకొన్నా ఈక్విటీ మార్కెట్లు పుంజుకోలేకపోయాయి. ఫలితంగా వరుసగా మూడవ వారం ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిసిందని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ రీసర్చ్ హెడ్ సంతోష్ మీనా తెలిపారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 74969.35 కోట్లు నష్టపోయి రూ. 1685998.34 కోట్లకు చేరుకున్నది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఎంక్యాప్ రూ. 21251.99 కోట్ల పతనంతో రూ.9472.06 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) ఎంక్యాప్ రూ. 17626.13 కోట్లు కోల్పోయి రూ. 664304.09 కోట్ల వద్ద నిలిచింది. ఐసిఐసిఐ బ్యాంక్

# ప్రజావాణి లో బాగంగా బాదితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా



**జోగుళాంబ గద్వాల్ (మన వెలుగు) జనవరి 27 :** ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి ఫిర్యాదుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేల పోలీస్ శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు అన్నారు.ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా సోమవారం జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాదితుల నుండి జిల్లా ఎస్పీ 7 ఫిర్యాదులను గద్వాల్ ,ఆలంపూర్,మరియు శాంతి నగర్ సీఐల సమక్షంలో స్వీకరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో సీఐ లను అడిగి వాటిని పరిష్కరించేందుకు తగు సూచనలు చేసి వాటి నీ చట్టా ప్రకారం పరిష్కరించాలని సంబంధిత ఎస్సై లకు ఫోన్ చేసి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ,ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగిం చుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించు కునేల పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూనే ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ, ఇతర అవగాహాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత దగ్గరయ్యేల కృషి చెయ్యడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా పిర్యాదులు స్వీకరించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. సోమవారం వచ్చిన ఫిర్యాదుల లో భూ వివాదాలకు సంబంధించి -04 పిర్యాదులు.ప్లాట్ ఆక్రమణకు సంబందించి -01,ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.

# ఎంఎఫ్‌లకు 'ఈక్విటీ' ధమాకా




గత ఏడాది (2024) దేశంలోని ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ)కు బాగానే కలిసొచ్చింది. ఈ పథకాల ద్వారా ఎంఎఫ్ పరిశ్రమ గత ఏడాది రికార్డు స్థాయిలో రూ.3.94 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. అంతకు ముందు సంవత్సరం సమీకరించిన రూ.1.61 లక్షల కోట్లతో పోలిస్తే ఇది రూ.2.33 లక్షల కోట్లు ఎక్కువ. దీంతో 2024 డిసెంబరు నాటికి ఈక్విటీ పథకాల ఎంఎఫల నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) రూ.30.57 లక్షల కోట్లకు చేరింది. 2023 డిసెంబరుతో పోలిస్తే ఇది రూ.8.77 లక్షల కోట్లు ఎక్కువ. గత ఏడాది ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన రూ.3.94 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.2.5 లక్షల కోట్లు క్రమానుగత పెట్టుబడుల (సిప్) ద్వారా సమకూరాయి. అయితే ప్రస్తుత సంవత్సరం (2025) ఈ పెట్టుబడులు అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. మార్కెట్ ఆటుపోట్ల కారణంగా గత ఏడాది డిసెంబరు నుంచే ఈ పథకాల్లోకి పెట్టుబడుల వేగం తగ్గినట్టు జెర్మినేట్ ఇన్వెస్టర్ సర్వీసెస్ సీఈఓ సంతోష్ జోసెఫ్ చెప్పారు. సాధారణంగా ఈ పథకాల్లోకి పెట్టుబడులు మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం స్టాక్ మార్కెట్ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. దీంతో ఈ సంవత్సరం కొత్త ఈక్విటీ పథకాలు కూడా మార్కెట్‌కు పెద్దగా రాకపోవచ్చని భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక మదుపరులకు మాత్రం ప్రస్తుత మార్కెట్ అత్యంత అనువైందనే అంచనాలు వినిపిస్తున్నాయి.

# ద్విచక్ర వాహనాలు లగ్జరీ కాదు..



ప్రస్తుత భారత మార్కెట్లో ద్విచక్ర వాహనాలు లగ్జరీ వస్తువు ఏ మాత్రం కాదని, వాటిపై పన్ను తగ్గించాలని హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) డైరెక్టర్ (సేల్స్, మార్కెటింగ్) యోగేశ్ మాథుర్ అన్నారు. భరించగల స్థాయి అనేది ఒక సమస్య కావడంతో వచ్చే ఏడాది పరిశ్రమ ఒక అంకె వృద్ధికి దిగజారే ముప్పును ఎదుర్కొంటున్న విషయం ఆయన గుర్తు చేశారు. మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి ఆదాయపు పన్ను రేట్లను హేతుబద్ధీకరించడం కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ తగ్గినందు వల్ల ఈ ఏడాది స్కూటర్, మోటార్ సైకిళ్ల అమ్మకాలు ప్రోత్సాహకరంగా లేవని మాథుర్ చెప్పారు. 350 సీసీ వరకు టూ వీలర్లను ప్రభుత్వం 28 శాతం జీఎసటీ శ్లాబ్‌లో పెట్టగా ఆ పై సామర్థ్యం గల వాహనాలకు 3 శాతం సెస్ కూడా అదనంగా విధిస్తోంది. ఫలితంగా అధిక సామర్థ్యం గల టూ వీలర్లపై పన్ను 31 శాతం వరకు ఉంటోంది. ఈ పన్ను భారాన్ని తగ్గించడం వల్ల టూవీలర్ పరిశ్రమకు భారీ ఊరట లభిస్తుందని మాథుర్ అన్నారు. గత ఏడాది ఆటో మొబైల్ ఎగుమతుల్లో 19 శాతం వృద్ధి నమోదైంది. ద్విచ క్ర వాహన ఎగుమతులు పెరగడం ఇందుకు కారణం. 2023 లో 42,85,809 వాహనాలు విక్రయించగా 2024లో మొత్తం 50,98,810 వాహనాలు విక్రయించినట్టు భారత ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘం (సియామ్) గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రధానంగా లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో భారత వాహనాలకు డిమాండ్ పెరిగిందని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మీనన్ అన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# టిక్‌టాక్ కొనుగోలు రేసులో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ కంపెనీ

సన్నిహితుల్లో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ఒకరు. టిక్‌టాక్ కంపెనీ ప్రధాన సర్వర్ ప్రొవైడర్‌లలో ఒరాకిల్ కంపెనీ ఒకటి. బిలియన్ల కొద్దీ టిక్‌టాక్ వీడియోలను స్టోర్ చేసేది ఒరాకిల్ కంపెనీ డేటా సెంటర్‌లోనే. అందుకే తాము సైతం టిక్‌టాక్‌ను కొనేందుకు రెడీ అని ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ప్రకటించారు. తమకు సొంత డేటా సెంటర్లు, సర్వర్ల వ్యవస్థలు ఉన్నందున.. టిక్‌టాక్ నిర్వహణ చాలా ఈజీని అని ఆయన వెల్లడించారు. టిక్‌టాక్ పూర్తి బ్యాన్ చేయడం కంటే, తమ లాంటి కంపెనీకి ఇస్తే బెటర్ అని లారీ ఎలిసన్ వాదిస్తున్నారు. టిక్‌టాక్‌పై అమెరికాలో బ్యాన్ పడకుండా ఆపిన వ్యక్తుల్లో ఈయన కూడా ఉన్నారట. ఒకవేళ టిక్‌టాక్ బ్యాన్ అయితే, దాని నుంచి వచ్చే సర్వర్ల నిర్వహణ ఆర్డర్ ఆగిపోతుందని ఒరాకిల్ కంపెనీ పెద్దలకు బాగా తెలుసు. టిక్‌టాక్ పేరెంట్ కంపెనీ బైట్‌డాన్స్ చైనా కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. అమెరికాలోని టిక్ టాక్ వ్యాపారాన్ని ఏదైనా అమెరికా కంపెనీకి అమ్మేయాలని ఓ కోర్టు ఆదేశాలిచ్చింది. దీనికి ఈ ఏడాది జనవరి 19 వరకు గడువు ఇచ్చింది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే ఇందుకోసం టిక్‌టాక్‌కు 75 రోజుల గడువు ఇస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను విడుదల చేశారు. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 10లోగా టిక్‌టాక్ అమెరికా వ్యాపారాన్ని అమ్మేయాలి. దాని 50 శాతం యాజమాన్య హక్కులు అమెరికా కంపెనీకే ఉండాలని ట్రంప్ స్పష్టం చేశారు. దీన్ని ఎవరు కొంటారో వేచిచూడాలి.

## హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ యొక్క కొత్త ప్రచారం

హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటి, కుటుంబాలను నిర్మించడంలో మరియు వారి భవిష్యత్తును భద్రపరచడంలో తల్లిదండ్రుల విలువల శాశ్వత పాత్రను నొక్కి చూపించే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం కదిలే కథా ప్రసంగంతో, ప్రేమ, గౌరవం, పట్టుదల మరియు స్వాతంత్ర్యం వంటి విలువలు ఎలా శాశ్వతమైన బంధాలను ఏర్పరుస్తాయో, అడ్డంకులను అధిగమించడంలో ఎలా కీలకమవుతాయో ఆకర్షణీయంగా చూపిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సాపేక్షమైన మరియు స్ఫూర్తిదాయకమైన ప్రకటన చిత్రాలను రూపొందించడంలో పేరుపొందింది, మరియు ఈ తాజా ప్రచారం ఓ కొత్త దృష్టికోణాన్ని తీసుకువస్తుంది. మారుతున్న ప్రపంచంలో, తల్లిదండ్రుల బోధనలు పిల్లలకు మార్గదర్శక దిక్సూచిగా ఎలా పనిచేస్తాయో ఈ ప్రచారం నొక్కి చెబుతుంది. ఇది విశ్వాసం మరియు సమగ్రతతో అవరోధాలను అధిగమించడంలో పిల్లలకు ఎలా సహాయపడుతుందో విశదీకరిస్తుంది. ఈ ప్రచారం ప్రధానంగా ఇద్దరు సోదరుల కథ, వారి కనిపించే సంబంధానికి మించినది, బదులుగా, వారి తల్లిదండ్రులు అందించే భాగస్వామ్య విలువలలో పాతుకుపోయింది. తోబుట్టువుల స్నేహం యొక్క సాధారణ క్షణం బలమైన విలువలను పెంపొందించడం మరియు సురక్షితమైన భవిష్యత్తు కోసం ఆర్థిక ప్రణాళికతో వాటిని పూర్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను భావోద్వేగ రిమైండర్‌గా మారుస్తుంది. "భారతీయ పెంపకం ఎల్లప్పుడూ కుటుంబ విలువలు మరియు ఐక్యతలో పాతుకుపోయింది. ఇద్దరు సోదరుల ఈ ప్రత్యేకమైన మరియు హృదయపూర్వకమైన కథ, ఒక కుటుంబంలో అందించిన విలువలు వర్తమానాన్ని మాత్రమే కాకుండా తరువాతి తరం భవిష్యత్తును కూడా ఎలా రూపొందిస్తాయో చూపించే భావోద్వేగ ప్రయాణానికి ప్రేక్షకులను తీసుకువెళుతుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సందేశం-సర్ ఉటా కే జియో కోసం సంపూర్ణంగా జీవం పోస్తోంది," అని మిస్టర్. విక్రమ్ పాండే, చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, లియో బర్నెట్ సౌత్ ఆసియా తెలిపారు.

## పాన్ ఇండియాగా 'వెంకటలచ్చిమి'



ఆర్‌ఎక్స్ 100' సినిమాతో యూత్ గుండెల్లో సెగలురేపి, 'మంగళవారం' మూవీతో మనసు దోచుకున్న బ్యూటీ పాయల్ రాజ్‌పుత్.. ఈ సారి పాన్ ఇండియా సినిమాతో రాబోతోంది. 6 భాషల్లో 'వెంకటలచ్చిమి'గా ఎంట్రీ ఇవ్వబోతోంది. రాజా, ఎన్‌ఎస్ చౌదరి నిర్మాతలుగా, డైరెక్టర్ ముని దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న 'వెంకటలచ్చిమి' మూవీ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ముని మాట్లాడుతూ.. "వెంకటలచ్చిమి'గా కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతారనిపించింది. పాన్ ఇండియా సినిమాగా తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో తెరకెక్కిస్తున్నాం. గిరిజన అమ్మాయి యాక్షన్ రివెంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించడం ఖాయం" అని అన్నారు. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ.. "మంగళవారం' సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నాను. డైరెక్టర్ ముని 'వెంకటలచ్చిమి' కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ సినిమా తర్వాత నా పేరు 'వెంకటలచ్చిమి'గా స్థిరపడిపోతుందేమో అన్నంతగా బలమైన సబ్జెక్టు ఇది. నా కెరీర్‌కు నెక్స్ లెవెల్‌గా ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిలిచిపోతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.

## నువ్వే కావాలి..

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి చేసిన ప్రైవేట్ ఆల్బమ్ యూత్ ఫుల్ సాంగ్ నువ్వే కావాలి లాంచ్ ఘన ంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఒపి, ఎడిటింగ్, డైరెక్షన్ అన్ని తానే అయ్యి ఈ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ సాంగ్‌కు మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైష మాయ ఫిమేల్ వాయిస్‌కి ఆయనతో జతకట్టారు. యూరోప్‌లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్‌లో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాం క, సిరి హనుమంత్, గీతు రాయల్, ఇతర బిగ్‌బాస్ సెలబ్రిటీలు, క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు.

# టాప్ 10లో నాలుగు సంస్థల ఎంక్యాప్ రూ. 1.25 లక్షల కోట్లు హాంఫట్

ఎంక్యాప్ రూ. 11549.98 కోట్ల నష్టంతో రూ. 853945.19 కోట్లకు పరిమితమైంది. మరొక వైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 24934.38 కోట్ల వృద్ధితో రూ. 778612.76 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎంక్యాప్ రూ. 9828.08 కోట్లు పుంజుకుని వృద్ధితో రూ. 1261627.89 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎంక్యాప్ రూ. 9398.89 కోట్ల వృద్ధితో రూ. 936413.86 కోట్ల వద్ద నిలిచింది. టిసిఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9262.3 కోట్లు పెరిగి రూ. 1501976.67 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌యుఎల్ ఎంక్యాప్ రూ. 3442.15 కోట్లు వృద్ధి చెంది రూ. 556594.67 కోట్లకు చేరుకుంది. ఐటిసి ఎంక్యాప్ రూ. 1689.08 కోట్ల లబ్ధితో రూ. 552392.01 కోట్ల వద్ద ముగిసింది. క్రితం వారం ట్రేడింగ్ ముగిసిన తరువాత బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో టాప్ సంస్థగా రిలయన్స్ కొనసాగుతోంది. తదుపరి స్థానాల్లో టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, హెచ్‌యుఎల్, ఐటిసి, ఎల్‌ఐసి నిలిచాయి.

## తల్లయిన హీరోయిన్ హరిప్రియ



కన్నడ, తెలుగు హీరోయిన్ హరిప్రియ తాజాగా తల్లి అయింది. పండంటి బాబుకి జన్మనిచ్చింది. 2023 జనవరిలో హరిప్రియ నటుడు వసిష్ఠ సింహని పెళ్లి చేసుకుంది. గత సంవత్సరం తన ప్రెగ్నెన్సీని ప్రకటించింది ఈ భామ. తాజాగా తమ వెడ్డింగ్ డేనే తమకు బాబు పుట్టాడని హరిప్రియ – వసిష్ఠ సింహ కలిసి ప్రకటించారు. అంటే నిన్న జనవరి 26నే వీరికి బాబు పుట్టాడని ప్రకటించారు. ఓ సింహం ఫ్యామిలీ ఉన్న క్యూట్ ఫోటో షేర్ చేసి ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్, నెటిజన్లు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కన్నడలో పలు సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న హరిప్రియ తెలుగులో పిల్ల జమిందార్, జయసింహ, ఈ వర్షం సాక్షిగా, అబ్బాయి క్లాస్ అమ్మాయి మాస్.. లాంటి పలు సినిమాలు చేసింది. ప్రస్తుతం కూడా కన్నడలో పలు సినిమాలు చేస్తుంది ఈ భామ. తెలుగు, కన్నడ సినిమాల్లో విలన్, క్యారెక్టర్ రోల్స్ చేసే నటుడు వసిష్ఠ సింహాని ప్రేమించి పెళ్లి చేసుకుంది.

## బన్నీ క్లోజ్ ఫ్రెండ్ స్పెషల్ ట్వీట్..



టాలీవుడ్ లో అగ్ర నిర్మాత అల్లు అరవింద్. ఇప్పుడు చాలా మంది నిర్మాతలు వచ్చినా గత జనరేషన్ నుంచి ఇప్పటికి నిలబడింది అల్లు అరవింద్ ఒక్కరే. గీత ఆర్ట్స్ బ్యానర్ పై ఇంకా సినిమాలు చేస్తూ సక్సెస్ అవుతున్నారు. అయితే తన బ్యానర్లోనే తనతో పనిచేసిన వాళ్ళని పలువురిని నిర్మాతలుగా మారుస్తూ వాళ్ళతో సినిమాలు తీయిస్తున్నారు. అలాంటి వారిలో బన్నీ వాసు ఒకరు. మెగా ఫ్యాన్ గా అల్లు అర్జున్ దగ్గరకి వచ్చి అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడిగా మారి తన ఇంటిపేరుని కూడా మార్చేసుకొని టాలీవుడ్ లో బన్నీ వాసుగా మారాడు. జీఏ 2 పిక్చర్స్ అనే బ్యానర్ స్థాపించి దానికి బన్నీ వాసుని నిర్మాతగా చేసారు అల్లు అరవింద్. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా తండేల్. ఈ సినిమాని బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్స్ తో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా ఫిబ్రవరి 7న రిలీజ్ కానుంది. జనవరి 28న తండేల్ ట్రైలర్ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ సినిమా ఫైనల్ కాపీ అయిపోయినట్టు, దాన్ని అల్లు అరవింద్ చూసి ఫుల్ మార్క్స్ ఇచ్చినట్టు బన్నీ వాసు ఆసక్తికర ట్వీట్ వేశారు. బన్నీ వాసు తన ట్వీట్ లో.. తండేల్ సినిమాకి డిస్టింక్షన్ తో పాస్ అయ్యాం. అల్లు యూనివర్సిటీ డీన్ అల్లు అరవింద్ సర్టిఫికెట్ ఇచ్చారు అంటూ రాసుకొచ్చాడు. దీంతో ఈ ట్వీట్ వైరల్ గా మారింది. అలాగే మరో ట్వీట్ లో లోపల అల్లు అరవింద్ సినిమా చూస్తుంటే బన్నీ వాసు బయట వెయిట్ చేస్తూ.. టెన్త్ క్లాస్ రిజల్ట్స్ వచ్చేటప్పుడు ఎలా వెయిట్ చేస్తారో అల్లు అరవింద్ గారు లోపల ఫైనల్ సినిమా చూస్తుంటే నేను అలా వెయిట్ చేస్తున్నా అని రాసుకొచ్చాడు.

## చరణ్ మూవీలో శివరాజ్ కుమార్..?



బుచ్చిబాబు సన తన మొదటి చిత్రం ఉప్పెనతోనే ప్రేక్షకులను మెప్పించి, ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో రూపొందనున్న =జ16 సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. బుచ్చిబాబు సన తన మొదటి చిత్రం ఉప్పెనతోనే ప్రేక్షకులను మెప్పించి, ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని దర్శకత్వ శైలి, భావోద్వేగాల ప్రదర్శన ఈ సినిమాపై మరింత ఆసక్తి పెంచుతోంది. ఈ సినిమా కోసం బుచ్చిబాబు భారీ క్యాస్ట్ ఒ క్రూ ను రంగంలోకి దింపుతున్నట్లు వినికిడి. ఈ సినిమా కోసం బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్‌ను కీలక పాత్ర కోసం సంప్రదించారని, ఆయన కథ వినిపించగానే ఓకే చెప్పినట్లు సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటించబోతుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నట్లు ఫిలిం సర్కిల్లో చక్కర్లు కొనసాగుతున్నాయి. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుందని అంటున్నారు. ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టిన మేకర్స్.. హైదరాబాద్ శివారు ప్రాంతంలో తదుపరి షెడ్యూల్‌కి సంబంధించిన సెట్ వర్క్ జరుగుతోంది. అనుకున్నదాని కంటే వారం రోజులు ముందుగానే సెట్ వర్క్ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దాంతో ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభం కావాల్సిన కొత్త షెడ్యూల్‌ను వారం ముందుగానే అంటే జనవరి చివరి వారంలో ప్రారంభించాలని నిర్ణయించారు.

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభమైన ఫైర్ వాటర్ నియో



ఇప్పటికే హైటెక్ సిటీ, మియాపూర్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రీమియం ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ ఫైర్ వాటర్ నియో తమ తాజా రెస్టారెంట్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద ప్రారంభించింది. ఈ బార్, కిచెన్ భారతీయ, అంతర్జాతీయ వంటకాలతో పాటుగా వైవిధ్యమైన కాక్‌టైల్ మెనూ అందించనుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. దాదాపు 150 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ రెస్ట్రో బార్‌లో 120 సీటర్ల మల్టీపర్పస్ హాల్ కూడా ఉంది. ఫైర్ వాటర్‌లో లగ్జరీ, సమకాలీన గ్లోబల్ కంఫర్ట్ ఫుడ్‌ను తీసుకువస్తున్నామన్న విష్ణు వర్ధన్ రెడ్డి, యూరోపియన్, ఇండియన్ వంటకాలను అందించనున్నామన్నారు. 2013లో తమ తొలి రెస్టారెంట్ హైదరాబాద్‌లో ప్రారంభమైందన్న ఆయన అసాధారణ భోజన అనుభవాలను నగరవాసులకు అందించడంతో పాటుగా అతిథులకు ఎన్నటికీ నిలిచిపోయే అనుభవాలను తాము సృష్టిస్తున్నామన్నారు. తమ బార్ అండ్ కిచెన్‌లో కాక్‌టైల్స్ ఓ కాన్వాస్‌లా రూపొందిస్తామంటూ ప్రతి కాక్‌టైల్‌నూ కళాత్మకంగా రూపొందిస్తామన్నారు. స్థానికతకు పెద్దపీట వేస్తూనే అంతర్జాతీయ రుచులను వీటిలో అందిస్తామన్నారు. చింతపండు కాస్త జోడించి, అసలైన తెలంగాణా రుచులను అందించేలా 'పోలా, అదిరిపోలా', నిమ్మ, తేనె తో పాటుగా చాయ్%-%స్పైస్డ్ బోర్బన్‌తో చేసిన 'వీడు మగాడురా బుజ్జి' వంటి ప్రాంతీయ కాక్‌టైల్స్‌తో పాటుగా పికెల్ టికెల్, స్మోకీ మనహటన్ వంటి సిగ్నేచర్ డ్రింక్స్ కూడా అ ం ది స్ తు న్నా మ ం న్నా ర ం . నానక్‌రామ్‌గూడాలోని ద డిస్ట్రిక్ట్ లెవల్ 12లో ఉన్న ఈ ప్రీమియం లగ్జరీ రెస్ట్రో బార్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకూ తెరిచి ఉంటుంది.

## పెళ్లి పై జాన్వీ కపూర్ చెల్లి కామెంట్స్..



అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ఆల్రెడీ హీరోయిన్ గా దూసుకుపోతుంది. బాలీవుడ్, టాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. పెళ్లి చేసుకొని తిరుపతిలో సెటిల్ అవ్వాలని, ముగ్గురు పిల్లల్ని కనాలని, రోజూ అరిటాకులో తినాలని, రోజూ గోవిందా నామాలు వినాలని తన కోరికలు చెప్పుకొచ్చింది. శ్రీదేవి వల్ల జాన్వీకి తిరుపతి అంటే అమితమైన ప్రేమ ఏర్పడింది. తాజాగా జాన్వీ చెల్లి ఖుషి కపూర్ కూడా తన పెళ్లి గురించి మాట్లాడింది. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఖుషి కపూర్ మాట్లాడుతూ.. నాకు కూడా పెళ్లి గ్రాండ్ గా చేసుకోవాలని ఉంది. చిన్నప్పటి నుంచే పెళ్లిపై గౌరవం ఉంది. మా అక్క చెప్పినట్టే నాకు కూడా తిరుపతిలోనే పెళ్లి చేసుకోవాలని ఉంది. నేను ముంబైకి చెందిన అమ్మాయిని అయినా తిరుపతి అంటే ఇష్టం. మా పెళ్లి తర్వాత కూడా మా నాన్న బోనికపూర్ ని మాతోనే ఉండాలని అనుకుంటున్నాను. నా భర్త, ఇద్దరు పిల్లలు, పెంపుడు కుక్కలతో కలిసి ఉండాలి అని చెప్పింది. దీంతో అక్క చెల్లెల్లు ఇద్దరికీ పెళ్లి మీద బాగానే కలలు ఉన్నాయి అని అనుకుంటున్నారు. మరి ఈ భామలు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారో చూడాలి. ఇక ఖుషి కపూర్ ది ఆర్చీస్ అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. త్వరలో లవ్ యాపా అనే సినిమాతో రాబోతుంది. జాన్వీ లాగే ఖుషి తెలుగులోకి ఎంట్రీ ఎప్పుడిస్తుందో చూడాలి.

## బాలకృష్ణకు జగన్ అభినందనలు



బాలకృష్ణకు జగన్ అభినందనలు తెలియజేసిన నేపథ్యంలో.. టీడీపీ శ్రేణులు జగన్‌కు చెందిన ఓ పాత ఫోటోను వైరల్ చేస్తున్నాయి. పద్మవిభూషణ్ నందమూరి బాలకృష్ణకు మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్ అభినందనలు తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులకు అత్యున్నత పౌర పురస్కారాలు అయిన పద్మ అవార్డులను ప్రకటించింది. 2025 సంవత్సరానికి గానూ, ఈ అవార్డులు ప్రకటించబడిన జాబితాలో అనేక గొప్ప వ్యక్తుల పేర్లు ఉన్నాయి. ఈ అవార్డులు కళలు, సాహిత్యం, వైద్యం, విద్య, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, క్రీడలు, వాణిజ్యం, పరిశ్రమలు, పౌర సేవ వంటి అనేక రంగాలలోని ప్రముఖులకు ఇచ్చి, వారి విశేష కృషిని గుర్తించనున్నారు. పద్మవిభూషణ్ అవార్డుకు 7 గురు. 19 మంది వ్యక్తులకు పద్మభూషణ్ అవార్డు మరియు 113 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రకటించారు. ఇక పద్మవిభూషణ్ అందుకున్న వారిలో గాడ్ ఆఫ్ మాసెస్, నట సింహం నందమూరి బాలకృష్ణ కూడా ఉన్నారు. బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడంతో నందమూరి అభిమానుల ఆనందం మామూలుగా లేదు. ఈ ప్రకటన రావడం ఆలస్యం సోషల్ మీడియా లో బాలయ్య పేరు మారుమోగిపోతుంది. సినీ , రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఎంతోమంది తమ అభినందనలను తెలియజేయగా.. తాజాగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సైతం బాలకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు. "విఖ్యాత వైద్యులు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి గారికి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించిన సందర్భంగా శుభాకాంక్షలు. గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో చేసిన పరిశోధనలు వైద్యరంగంలో గొప్పగా నిలిచిపోతాయి. మంచి హస్తవాసి ఉన్న వైద్యుడు ఆయన. రోగులకు ఆత్మీయత పంచడమే కాదు, వారు తిరిగి కోలుకునేందుకు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప మనసు ఆయనది. కొత్త కొత్త వ్యాధులకు చికిత్సనందించడంలో నాగేశ్వర్‌రెడ్డి సేవలు విశేషమైనవి.